## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు



శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతు ప్రకటిస్తున్న మేదర సంఘం నాయకులు

మహబూబ్‌నగర్‌అర్బన్/మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 14 : జిల్లా మేదర సంఘం, మాల మహానాడు ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కుల సంఘాలు అభివృద్ధి చెందాయని, అన్ని కుల సంఘాలాగే మేదర సంఘం జిల్లా భవన నిర్మాణానికి బుద్ధ విహార్ ఆదర్శ కాలనీలో 650 గజాల స్థలంతోపాటు రూ.5లక్షలు, పట్టణ భవన నిర్మాణానికి మరో రూ.5 లక్షలు మంజూరైనట్లు సంఘం నాయకులు తెలిపారు. మేదర కులస్తులకు 15ను డబుల్ బెడ్రూం ఇండ్లు, 20 మంది బీసీబంధు వచ్చాయన్నారు. లక్ష ఓట్ల మెజార్టీతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపిస్తామని వారు హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్ భావసార్ క్షత్రియ సమాజం, అంబాభవానీ టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్ష, కార్యదర్శులు సురేశ్‌పరాంకర్, రాజేంద్రపవార్, సలహాదారులు పాండురంగారావు, రాంచందర్‌భానుద్కర్, మహిళ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సుమత్ర, భాయి పరాంకార్, నీరజ, నాయకులు ప్రహ్లాదరావుడగే, అంబాభవానీ టెంపుల్ కమిటీ చైర్మన్ గోపిచంద్‌పరాంకర్, సహాపలువురు మంగళవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో 42వ వార్డులో జరిగిన ప్రచారం కార్యక్రమంలో చేరారు. మంత్రికి ఏకగ్రీవ మద్దతు ఇస్తున్నట్లు తీర్మానం చేస్తూ ప్రతిని మంత్రికి అందజేశారు. మంత్రి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేదర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెంకట్రాములు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు, జిల్లా అధ్యక్షుడు చిట్యాల రాములు, శివరాజ్, సత్యం, సుధాకర్, ఆంజనేయులు, మాల మహానాడు నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య, వెంకటస్వామి, చెన్నకేశవులు, రాఘవేందర్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించాలి

- **మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

మహబూబ్‌నగర్‌అర్బన్/మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 14 : బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను నియోజకవర్గం ప్రజలకు వివరించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 200 మంది మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గుండుమాల్ చంద్రశేఖర్‌చారి ఆధ్వర్యంలో జిల్లా స్వర్ణకారులు నర్సింహాచారి, కృష్ణకాంత్‌చారి, మురళీధరచారి, కృష్ణచారి, మరో వంద మంది చేరారు. అలాగే హన్వాడ మండలం తిరుమలగిరి గ్రామంలోని ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఎరుకలి సీనయ్య, వెంకటయ్య, శ్రీను, పద్మమ్మ, బాలమ్మలతోపాటు 50 మంది, మహబూబ్‌నగర్ రూరల్ మండలం లాల్యానాయక్‌తండాకు చెందిన ప్రతాప్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్‌నాయక్, శంకర్‌నాయక్, రవినాయక్ సహా 50 మంది, షాసాబ్‌గుట్టకు చెందిన పిల్లి కుటుంబ సభ్యులు పిల్లి రవి, పిల్లి రమేశ్ సహా 30 మంది, కొత్తగంజికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రామకృష్ణ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సురేంద్రనాథ్, అధ్యక్షుడు నారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు రమేశ్ చంద్ర, కుమారస్వామి, యాదగిరి, కృష్ణయ్య, నర్సింహయ్య, నర్సింహులు, విజయ్‌కుమార్, శ్రావణ్, తిరుపతయ్య, జయప్రకాశ్, రవీందర్, జనసేన పార్టీ యువజన నాయకుడు నర్సింహ అధికార బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహబూబ్‌నగర్ బీజేపీ జిల్లా కార్యదర్శి కుమార్‌గౌడ్‌తోపాటు నాయకులు రఘు, మహేశ్, కన్నయ్య, వెంకటేశ్, విష్ణువర్ధన్ గౌడ్, భరత్, నిఖిల్ మంగళవారం బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు కృష్ణమెహన్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో చేరారు. మహబూబ్‌నగర్ పట్టణంలో జరిగిన అభివృద్ధి చూసి అధికార పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.



మహబూబ్‌నగర్‌టౌన్ : మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కుమార్‌గౌడ్



మహబూబ్‌నగర్‌టౌన్ : 37వ వార్డులో ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి శారద

### భారీ మెజార్టీతో గెలిపించాలి

- **మంత్రి సతీమణి శారద**

హన్వాడ, నవంబర్ 14 : గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి అధిక మెజార్టీతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ సతీమణి శారద అన్నారు. మంగళవారం మండలంలోని టంకర, గుడ్డిమాల్కాపూరం, రాంనాయక్ తండాలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేయాలన్నారు. వీరి వెంట సర్పంచ్ మాగ్యనాయక్, నాయకులు శివకుమార్, ఆశన్న, వెంకటయ్య, శ్రీనివాసులు, మహిళలు పాల్గొన్నారు.

### 37వ వార్డులో..

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 14 : పట్టణ కేంద్రంలోని 37వ వార్డు సద్దలగుండులో మంగళవారం శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద, కూతుళ్లు శ్రీహిత, శ్రీహర్షిత, కుటుంబ సభ్యులు శ్రీదేవి, రాధిక ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి ప్రజలకు బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, పట్టణంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చేసిన అభివృద్ధిని వివరించారు. బీఆర్‌ఎస్‌పార్టీ, మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముడా డైరెక్టర్ సాయిలు, సర్పంచ్ జరీనాబేగం, నాయకులు వేణుగోపాల్, శేఖర్, షబ్బీర్, అజం, రాము, ప్రదీప్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి జిల్లా జట్ల పయనం

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 14 : మెదక్ జిల్లాలో తుప్రాన్ బుధవాం నుంచి 17వ తేదీ వరకు జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో టోర్నీలో పాల్గొనే ఉమ్మడి జిల్లా బాల, బాలికల జట్లు తరలివెళ్లాయి. మంగళవారం మోడ్రన్ స్కూల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ దత్తు క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. టోర్నీ ప్రతిభ చాటి జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఖోఖో సంఘం కార్యదర్శి వీలియమ్స్, కార్యనిర్వాహక కార్యదర్శి బాలరాజు, మాజీ ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాసులు, వెంకటేశ్, చక్రవర్తి పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పాలమూరు, నవంబర్ 14 : జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా కళాశాలలో గ్రంథాలయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం యొక్క అవశ్యకతను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, జంతుశాస్త్ర విభాగాధిపతి స్వాతి, అధ్యాపకు లు డాక్టర్ శివప్రసాద్, వెంకటరమణమూర్తి, నసీం, భాను, శ్రీల త, ఆసియాబేగం, నాగలింగం, ఆంజనేయులు, తెలుగు అధ్యాపకులు, లక్ష్మీనర్సింహరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

### జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో..

స్థానిక ఎన్టీఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో మంగళవారం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ డయాబేటిస్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ర్యాలీని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలంలో ఎంతోమంది మధుమేహం కారణంగా అనేక ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కళాశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# ఓటర్ స్లిప్ అందించాలి

- **కలెక్టర్ రవినాయక్**

మహబూబ్‌నగర్, నవంబర్ 14 : ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్ అందించే కార్యక్రమాన్ని బుధవారం నుంచి ప్రారంభించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వీసీ ద్వారా జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఎన్నికల అధికారులతో మాట్లాడారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ వెబ్‌కాస్టింగ్ తదితర అంశాలపై మంగళవారం ఆయన ఐడీవోసీ నుంచి సెక్టోరల్ అధికారులు, ఏఆర్వో, బీఎల్‌వోలు పలు సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు జరిగే ఐదు రోజుల ముందు అంటే ఈనెల 25వ తేదీలోపు ప్రతి ఓటరుకూ ఓటరు స్లిప్ అందాలని సూచించారు. షెడ్యూల్ తయారు చేసుకోవాలని, ప్రతి రోజు ఏ ప్రాంతంలో ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నదని, ముందుగానే షెడ్యూల్‌లో పేర్కొన్నాలని, రాజకీయ ప్రతినిధులకు ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ఓటు వేసేందుకుగాను ఓటరు గుర్తింపు కార్డుతోపాటు ఎన్నికల సంఘం గుర్తించిన 12 కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డు ఓటరు ఓటు వేసేందుకు వచ్చేటప్పుడు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఓటరు సమాచార స్లిప్పులు కేవలం బీఎల్‌వోలు మాత్రమే పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఇతరులు పంపిణీ చేయకూడదని, ఇంట్లో ఓటరు లేనట్లుయితే పెద్ద వారికి మాత్రమే ఇచ్చి సంతకం తీసుకోవాలని ఆదేశించారు.

### పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ తప్పనిసరి

సమస్యత్మక, అత్యంత సమస్యత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని, తక్షణమే ఏఆర్వోలు, పోలింగ్ కేంద్రాల లే అవుట్లను రూపొందించి పంపిణీ కేంద్రాల లే అవుట్లను రూపొందించి పంపించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసేందుకు కరెంట్ సరఫరా, త్రీ పిన్ ప్లగ్ వంటివి ఉన్నాయో లేవో చూడాలన్నారు. ఫారం -12 ప్రకారం ఏ పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఇంటి ఓటర్స్ ఉన్నారో చూసుకొని అందుకు తగ్గట్టు రూట్ మ్యాప్ తయారు చేయాలన్నారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందే హోం ఓటింగ్ పూర్తి అయ్యేలా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఆర్వో వెంకటేశ్వర్లు, అధికారులు జాఫర్, జయసుధ ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

పాలమూరు, నవంబర్ 14 : స్థానిక బాల భవన్‌లో మంగళవారం జిల్లా స్థాయి కళోత్సవ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితియ్యాలన్నారు. విద్యతోపాటు ఆట, పాటలో కూడా విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్, ప్రభుత్వ, ప్రైవేట్, కళాశాలల, గురుకుల పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఆసక్తి గల విభాగాల్లో పాల్గొని నేడు, రేపు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కళోత్సవ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏఎంవో శ్రీకాంత్, సీఎవో బాలుయాదవ్ ఉన్నారు.

## పీయూలో ఎంపికలు

పాలమూరు, నవంబర్ 14 : పాలమూరు విశ్వవిద్యాలయంలో మంగళవారం ఆల్ ఇండియా సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌కు పాలమూరు విశ్వవిద్యాలయ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు పీయూ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, ఎంపీఎస్ పీడీ డాక్టర్ సత్యభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెలలో వెల్లూరు తమిళనాడులో జరిగేటువంటి సౌత్ జోన్ టౌర్నమెంట్స్‌లో పాల్గొనున్నట్లు తెలపారు. కార్యక్రమంలో కోచ్ శ్రీనివాసులు, వెంకటేశ్, గాలెన్న, క్రీడలకు శ్రీరాములు, పీఆర్ ఇడ్వార్డ్, జగదీశ్, శివకృష్ణ, జమీరుద్దీన్ ఎంపికైయ్యారు.

## ఘనంగా బాలల దినోత్సవం

పాలమూరు, నవంబర్ 14 : జిల్లా కేంద్రంలోని ఏనుగొండ కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో మంగళవారం జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కా ర్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794